# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వము

పత్రికా ప్రకటన-3 తేదిః 12.9.2014.

అంతర్జాతీయ పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు ఖర్చుల కోసం రూ. 3 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని ఖచ్చితంగా, తక్షణమే అమలు చేయాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు అధికారులను కోరారు. ఇటీవల కొపెన్ హెగన్‌లో జరిగిన వరల్డ్ బ్యాడ్మింటన్ చాంపియన్ షిప్పులో కాంస్య పతకం సాధించిన పివి.సింధును ముఖ్యమంత్రి శుక్రవారం సచివాలయంలో సన్మానించారు. ప్రపంచ మేటి షట్లర్లను ఎదుర్కొని సింధు విజయం సాధించిందని ముఖ్యమంత్రి అభినందించారు. సింధూ భవిష్యత్తులో పాల్గొనే అన్ని అంతర్జాతీయ క్రీడా పోటీలకు ప్రభుత్వం సాయం అందిస్తుందని కూడా ప్రకటించారు. తెలంగాణ నుండి ప్రాతినిధ్యం వహించే క్రీడాకారులకు కావలసిన సాయం అందించడంలో ప్రభుత్వం వెనకాడదని కూడా స్పష్టం చేశారు. ప్రభుత్వం గతంలో ప్రకటించినట్లుగానే సింధుకు నగదు ప్రోత్సాహం అందిస్తామని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో ఐటి శాఖ మంత్రి కెటి.రామారావు, తెలంగాణ బ్యాడ్మింటన్ సంఘం కార్యదర్శి పుల్లెల గోపిచంద్, తదితరులు పాల్గొన్నారు.

---

సిపిఆర్ఓ టు సిఎం